# ధర్మపురిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం | 03 మార్చి , 2026 | పేజీలు :08

## నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం శ్రీపాదరావు

### సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి



**ప్రజాపక్షం/ధర్మపురి :** దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి నిష్పక్షపాతంగా వ్యవహరించి గొప్ప ప్రజా నాయకులుగా,నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు.ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని నందీచౌక్ వద్ద సోమవారం స్వర్గీయ శ్రీపాదరావు 89 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీపాదరావు సామాన్య కుటుంబంలో పుట్టి రాజకీయంగా అంచెలంచెలుగా ఎదిగి ఉమ్మడి రాష్ట్రంలో శాసనసభ స్పీకర్ గా వ్యవహరించి పదవికే వన్నెలద్దారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు మరవలేనివని తెలిపారు.తండ్రికి తగ్గ తనయుడిగా ఆయన కుమారుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర క్యాబినేట్ లో సీనియర్ మంత్రిగా రాణిస్తూ తనలాంటి వారి ని మార్గదర్శకులుగా ముందుకు నడిపిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్ష ఉపాధ్యక్షులు సంగనబట్ల దినేష్,వేముల రాజేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి , వైస్ చైర్మన్ ఐ.రామయ్య,కౌన్సిలర్లు చీపిరిశెట్టి రాజేష్,వొజ్జల లక్ష్మ ణ్,చుక్క సంధ్య భీంరాజ్,కే. పవన్ కుమార్, నాయకులు సాగర్,న రేందర్, సత్యం, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ప్రజావాణికి 164 దరఖాస్తులు

### అర్జీలు స్వీకరించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, 164 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 61, గృహ నిర్మాణ శాఖకు 25, జిల్లా పంచాయతీ కార్యాలయం, డీఆర్డీఓకు – 13 చొప్పున, సంక్షేమ శాఖకు – 09, ఉపాధి కల్పన శాఖకు – 08, ఎండీ సెస్ – 05, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ – 04 చొప్పున, ఎక్సైజు శాఖ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు – మూడు చొప్పున, పౌర సరఫరాల శాఖ, విద్యా శాఖ, వైద్య శాఖ, ఆర్ అండ్ బీకి రెండు చొప్పున, జిల్లా వ్యవసాయ శాఖ, రవా ణా శాఖ, డిఎం ఆర్టీసీ సిరిసిల్ల, శ్రీ రాజరాజేశ్వర ఆల య ఇఒ, నీటి పారుదల శాఖ, మిషన్ భగీరథ, ము న్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పికార్యాలయానికి – 01 చొప్పున వచ్చాయి. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డ ం నగేష్, ఆయా శాఖల పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులనుఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన పి. ఓదెలు తనకు ఖానాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 48/38 లో వారసత్వంగా ఒక ఎకరం భూమి ఉందని, ఆ భూమి మరణించిన తన తండ్రి గారి పేరు మీద ఉందని, అట్ట భూమి తన పేరు మీద మార్చి పట్టా పాస్ పుస్తకం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ మంథని కు రాస్తూ క్షేత్రస్థాయిలో విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి పట్టణం తిలక్ నగర్ కు చెందిన బి. శ్యామల తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీ.డీ. హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం రంగంపల్లి కు చెందిన కే.కవిత తమ దివ్యాంగులమని ఆ కోటాలో తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీ.డీ. హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి జిల్లాకు చెందిన బానోతు రాజేష్ నాయక్ సిఎం కప్పు క్రీడా పోటీలలో తన కుమారుడు బానోతు రెడ్యా నాయక్ కు గాయాలయిందని, అతని చికిత్స కోసం అవసరమైన ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డివైఎస్ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## 14వ రోజుకు చేరిన ఏషియన్ పెయింట్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్ల సమ్మె

**ప్రజాపక్షం/కరీంనగర్:** ఏషియన్ పెయింట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ల సమస్యలపై చేస్తున్న సమ్మె 14 రోజులకు చేరింది. యాజమాన్యం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సోమవారం తలకిందులుగా నిరసన వ్యక్తం చేశారుఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, యూనియన్ గౌరవ అధ్యక్షుడు పున్నం రవి మాట్లాడుతూ, ఏషియన్ పెయింట్ గోదాంలో వెంకట్ లాజిస్టిక్ దుబ్బ నాగభూషణం ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీల వద్ద 10 సంవత్సరాల నుండి 60 మంది డ్రైవర్స్ తమ సొంత వాహనాలు పెట్టీ సరఫరా పనితో పాటు హమాలి లోడింగ్ అన్లోడింగ్ పనులు చేస్తున్నారని, ఇప్పటివరకు ఆ యొక్క వాహనాలకు అగ్రిమెంట్ లేకపోవడం నిబంధనలకు విరుద్ధం డ్రైవర్ల తో లోడింగ్ అన్లోడింగ్ హమాలీ పనులు చేయిస్తూ హమాలి చార్జీలు చెల్లించకుండా వెంకట్ లాజిస్టిక్ నాగభూషణం ట్రాన్స్పోర్ట్ ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు మోసం చేస్తున్నారని అన్నారు. బానిస లాగా చూస్తున్నారని, మాకు శ్రమ దోపిడి ,వెట్టి చాకిరి విముక్తి కల్పించాలని కోరారు. వెంటనే ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలూ 60 వాహనాలకు అగ్రిమెంట్ చేయాలని, నెలకు ఒక వాహనం మీద రూ.2800 ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు తీసుకోవడం వల్ల ఏజెన్సీలు లాభాలు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కామల్ల మహిపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కీసర మల్లేశం, కోశాధికారి ఉత్తమల్ల వెంకటేశ్, సహాయ కార్యదర్శి మూగ తిరుపతి, లింగంపల్లి అనిల్, ముచ్చర్ల రాజశేఖర్, ఏ.రవి, కే.మహేష్, ఏ.రమేష్, సిహెచ్.రాజేష్, మహేష్, విజయ్, వెంకటేష్, శ్రీనివాస్, నరేష్, మధు, కళాధర్, శ్రీకాంత్ విజయ్, రాజు, మోహన్, రాజశేఖర్, 40 ట్రాన్స్పోర్ట్ మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలస్యం చేయకూడదు: కలెక్టర్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరే ట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పా ల్గొన్నారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల ను ఆమె స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి దరఖాస్తును క్షు ణ్ణంగా పరిశీలించి,తక్ష ణమే స్పందించాలని అధికారులకు సూచించారు.మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పని చేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా,ప్రజలు విద్య,వైద్యం,ఇందిరమ్మ ఇండ్లు,పి ంఛన్లు,భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించా రు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్ల ని ర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారుమండల ప్రత్యేక అధికారులు యూరియా యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నా రు.జిల్లాలో ఫిబ్రవరి 8వ తేదీ నుంచి ప్రారంభమైన యూరియా బుకింగ్ యాప్ ద్వారా,ఇప్పటివరకు రైతులు,1 లక్షా 6 వేల యూరియా బస్తాలు బుక్ చేసుకొని,1 లక్షా 40 వేల యూరియా బస్తాలు తీసుకున్నారని చెప్పారు.ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నందున,మండల ప్రత్యేక అధికారులు,సంబంధిత మండలాల్లో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తూ ఉండాలన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,జిల్లా అధికారి మృతి చెందడం బాధాకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు కిషోర్ కుమార్,ఆర్డీఓ రత్నకళ్యాణి,వివిధ శాఖల అధికారులు,సిబ్బందిపాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/కరీంనగర్:**బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం ఆవిష్కరించారు. కలెక్టర్ ఛాంబర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, PCPNDT Act, చైల్డ్ హెల్ప్ లైన్ పోస్టర్లను ఆవిష్కరించారు. అదేవిధంగా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన పెంపొందించేందుకు సిద్ధం చేసిన ప్రదర్శన బోర్డులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, సఖి కేంద్రం అడ్మిన్ లక్ష్మి, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ శ్రీలత పాల్గొన్నారు.

# గీర్వాణి పాఠశాలలో ముందస్తు హోళి వేడుకలు

**ప్రజాపక్షం/చొప్పదండి:**పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో ఘనంగా హోళి పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగలలో హోళి పండుగ ఒకటని, ఈ పండుగను ప్రేమ, ఐక్యత, సంతోషానికి సంకేతంగా భావించి, చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ ఒకటనే భావంతో రంగులు జల్లుకుంటూ జరుపుకుంటారని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులందరూ రంగులు జల్లుకుంటూ సంతోషంగా, ఆనందంగా ఆడి పాడారు.పాఠశాల కో ఆర్డినేటర్లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, సత్తినేని శ్రీనివాస్,ఉపాధ్యాయులు,విద్యార్థులుపాల్గొన్నారు.

**మానేరులో ...**

కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల్లో సోమవారం ముందస్తుగా హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి హోలీ వేడుకలను ప్రారంభించి విధ్యార్థులకు ముందస్తు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. విధ్యార్థులు రసాయనిక రంగులను వాడకుండా హోలీ వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతరెడ్డితో పాటు ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, కో ఆర్డినేటర్లు, ఇంచార్జిలు, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# రేవెల్లిలో గ్రామసభ నిర్వహణ



**ప్రజాపక్షం/చొప్పదండి:**మండల పరిధిలోని రేవెల్లి గ్రామంలో సోమవారం సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ గౌడ్, ఉపసర్పంచ్ ఇరుగురాల అంజయ్య అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామ సమస్యలపై చర్చించినట్లు సర్పంచ్ తెలిపారు. స్కూలుకు వెళ్లకుండా ఇంటి దగ్గరే ఉంటున్న గ్రామానికి చెందిన మారుతి అనే విధ్యార్థిని చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆద్వర్యంలో కౌన్సిలింగ్ నిర్ణయించి గ్రామంలోని స్కూల్‌కు పంపించారు. అనంతరం పాఠశాలను సందర్శించి మద్యాహ్నం భోజనం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి గంగా జమున, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న ఉపాధ్యాయులను రప్పించండి

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు పిఆర్‌టియు తెలంగాణ వినతి



**ప్రజాపక్షం/గంగాధర:**సందర్శన నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లి ప్రస్తుతం ఆయా దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా భారత ప్రభుత్వం విమాన సర్వీసులు రద్దు చేయడంతో దుబాయిలో చిక్కుకుపోయిన కరీంనగర్ జిల్లాకు చెందిన ముగ్గురు ప్రభుత్వ ఉపాధ్యాయులను, ఇతర ఉద్యోగులను, సాధారణ ప్రజలను తిరిగి స్వదేశానికి రప్పించడానికి ప్రత్యేక విమానంను ఏర్పాటు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ చూపాల్సిందిగా పిఆర్‌టియు తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డిలు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. 2010 కంటే ముందు నియాకమైన ఉపాద్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు లభించేలా కృషి చేయాలని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు లభించేలా పార్లమెంటులో ప్రజా ప్రాతినిధ్య చట్టం సవరణకు కృషి చేయాలని కోరారు. పిఆర్‌టియు తెలంగాణ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చొల్లేటి శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నరకుల్ల శ్రీధర్ తదితరులున్నారు.

# కల్లుగీత కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు



**ప్రజాపక్షం/చిగురుమామిడి:**కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ప్రాధాన్యత నిస్తూ వారి ఆర్థికాబివృద్ది కోసం పాటుపడుతోందని మాజీ జడ్‌పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ చిగురుమామిడి మండల కేంద్రంలో గతంలో తాటిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి అంగవైకల్యం పొందిన కల్లుగీత కార్మికుడు బూరుగు సంజీవ్‌గౌడ్‌కు ఎక్సైజ్ శాఖ నుంచి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందాయన్నారు. మత్స్యకార్మికులకు, గీత కార్మికుల వృత్తిలో ప్రమాదవశాత్తు శాశ్వత అంగవైకల్యం పొందిన, మరణించినా నష్టపరిహారాన్ని రూ.5 లక్షలకు పెంచి బాధిత కుటుంబాలను ఆదుకుంటుందన్నారు. డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, కెజికెఎస్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపెల్లి తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు పోతర్ల శివాంజనేయులు, గీత కార్మిక సంఘ నాయకులు బండారుపెల్లి రాజు గౌడ్, కక్కెర్ల సంపత్, కాంగ్రెస్ నాయకులు దోమ శ్రీనివాస్‌రెడ్డి, పోటు మల్లారెడ్డి, దూలమిట్ట నర్సింహారెడ్డి, ముద్రవేణి కుమారస్వామి లున్నారు.

# ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య, బామ్లానాయక్‌తండా మాజీ ఉప సర్పంచి జ్యోతి శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీపాదరావు కుమారులు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబులు తమ తండ్రి ఆశయాలను నెరవెరుస్తూ ప్రజా సేవ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బామ్లానాయక్‌తండా గ్రామ సర్పంచి అఖిల అంజి నాయక్, రాష్ట్ర నాయకులు కొండ్ర శంకర్, రాణాపూర్ మాజీ ఉప సర్పంచి కొమురెల్లిగౌడ్, నాయకులు భూతగడ్డల రమేష్, అరుకల సత్తన్న, తువ్వ సతీష్, కొమిరె రాజు, సాగర్‌గౌడ్, కొమిరె సురేష్, కలవేన శ్రీనివాస్, రాజేష్ నాయక్, జైపాల్ నాయక్, మల్క సురేందర్, రాపెల్లి గట్టయ్య, సూర రాజ్‌కుమార్, సూర రమేష్, సంపంగి రాజు, అనిల్, రాజులు పాల్గొన్నారు.

**పెద్దపల్లి రూరల్ :**మాజీ సభాపతి స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశిపాక ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ.. శ్రీపాదరావు పేదలు, అణగారిన వర్గాల కోసం చేసిన సేవలు మరువలేనివని, ఆయన జయంతి వేడుకలను పిల్లల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. నాయకులు ఈదునూరి విజయ్, దొడ్డుపల్లి రాజేష్, అభినయ్, శివ,సన్నీ, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

**ముత్తారం :** స్వర్గీయ శ్రీపాదరావు 89.వ.జయంతి వేడుకలను పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని కేషనపల్లి గ్రామంలోని బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా శ్రీపాద రావు విగ్రహాని పాలాభిషేకం చేసి నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కరీంనగర్:**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ బస్టాండ్ చౌరస్తాలోని శ్రీపాదరావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ సహా పలువురు అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**కరీంనగర్‌టౌన్:**కరీంనగర్‌లో అధికారికంగా మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 89 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. వేడుకలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కలెక్ట్ చిత్ర మిశ్రా, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్‌డిఓ మహేశ్వర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్, ఎండి తాజ్, కార్పోరేటర్లు, పలువురు సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు: కలెక్టర్

**ప్రజాపక్షం/కరీంనగర్:**ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వెను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వారి స్థాయిలో ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ వంటి అంశాలను సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 345 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ మహేశ్వర్ పాల్గొన్నారు.

# వేసవికాలంలో ప్రతీ ఇంటికి నీరందించాలి

**ప్రజాపక్షం/చిగురుమామిడి:**వేసవికాలంలో గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ప్రతి ఇంటికి నీరందించే లక్ష్యంతో మధుమాణిక్యం గ్రామ సర్పంచ్ బోయిన రమేష్‌తో ఎంపిడివో విజయ్ కుమార్, ఎంపివో ఖాజా మొయినొద్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ జ్ఞానేశ్వరి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్‌తో కలిసి సోమవారం సదరు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో గేట్‌వాల్స్, మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి అందేలా చర్యలు తీసుకోవాలని జిపి సిబ్బందికి సూచించారు. వాటర్ బ్యాంకుల వద్ద లీకేజీలు ఉంటే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ఎక్స్‌రోడ్డు వద్ద ఉన్న బోరు నుంచి నేరుగా పైపులైనుల ద్వారా నీటిని ప్రతి ఇంటికి సరఫరా చేయాలని సర్పంచ్ తెలిపారు. ఎండాకాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని సూచించారు. ఉపసర్పంచ్ పూదరి పరుశరాములు గౌడ్, వార్డు సభ్యులు శ్రీనివాస్, పోతరాజు మునీందర్, జేరిపోతుల పరశురాములు, మిషన్ భగీరథ ఇంచార్జులు శ్రీకాంత్, అనిల్, గ్రామ సిబ్బంది ఉన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందించిన సర్పంచ్



**ప్రజాపక్షం/ముత్తారం :** ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మైదంబండ గ్రామానికి చెందిన బియ్యాని ఓదెమ్మ కు మంజూరైన62,500రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కును మైదంబండ సర్పంచ్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులుబియ్యాని శివ కుమార్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య కారణాల వల్ల పేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుండి అందేసీఎంఆర్‌ఎఫ్ సహాయంభారాన్ని తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల రామస్వామి,యువజన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బియ్యాని రాజేందర్,బియ్యాని రాజబాబు,కలవేన శంకర్ ,రేకుంట్ల రాజు,బియ్యాని నరేష్,దార శంకర్,పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## మాజీ ఎంపిపి, సర్పంచ్ అత్తె చంద్రమౌళి

**ప్రజాపక్షం/ముత్తారం :** క్రీడల్లో గెలుపు ఓటమిలో సహజమని మాజీ ఎంపిపి, సర్పంచ్ అత్తె చంద్రమౌళి అన్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం గ్రామంలో కెసిఆర్ కప్ 2026 లో భాగంగా గత 15 రోజుల నుండి హోరా హోరిగా జరుగుతున్న ఈ టోర్నీ లో సోమవారం ఫైనల్ మ్యాచ్ లో జూలపల్లి వర్సెస్ లక్కారం తలపడగా ఈ ఫైనల్ మ్యాచ్ లో జూలపల్లి టీం విజయం సాధించింది.రన్నర్ అప్‌గా లక్కారం నిలిచింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి,లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమౌళి,మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి,మంథని చంటి, జూలపల్లి సర్పంచ్ పోలు దాసరి సాయి కుమార్,మండల నాయకులు నూనె కుమార్,పప్పు చంద్రమౌళి,గ్రామ శాఖ అధ్యక్షులు మదాసి రమేష్,బర్ల కొమురయ్య,ఉప సర్పంచ్ సల్లూరి రాజ్ కుమార్, వార్డు సభ్యులు,క్రికెట్ అభిమానూలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా హెచ్.ఎం. బాధ్యతల స్వీకారం

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మార్చ్ 2 మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌గా హెచ్.ఎం. స్పందన ఈరోజు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. కమిషనర్ టి. మోహన్ పదవీ విరమణ పొందడంతో స్పందనకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించబడ్డాయి. ప్రస్తుత ం జగిత్యాలలో విధులు నిర్వహిస్తున్న స్పం దనకు అదనపు బాధ్యతలు ఇస్తూ డైరెక్టరేట్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ , హైదరాబాద్ ఉత్తర్వులు జారీ చేసింది.ఉత్తర్వుల మేరకు స్పందన మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.

## రాజన్న ఆలయంలో వైభవంగా పల్లకి సేవ

**ప్రజాపక్షం/పెగడపల్లి :** పెగడపల్లి మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. సోమవారం పురస్కరించుకొని స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో పూలతో అలంకరించి స్వామి వారి నామస్మరణ చేస్తూ ఆలయం చుట్టూ ఊరేగించారు. అనంతరం ఆలయంలో అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గర్వందుల శేఖర్,రామచంద్రం,పార్థసారథి, అర్చకులు శ్రీనివాస్ శర్మ, మహిళ భక్తులు, పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం



**ప్రజాపక్షం/సారంగాపూర్:** రాయికల్ మున్సిపల్ చైర్మన్‌గా కట్కం రవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సారంగాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తేలు రాజు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వైస్ చైర్మన్ తురుక సౌజన్య శ్రీధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలుముల రమణ, సాగి సత్యం రావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 31 ఫిర్యాదులు స్వీకరణ:ఎస్పి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా గ్రీవెన్స్ డే ద్వారా కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 31 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## హోలీ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి: పోలీస్ కమిషనర్



**ప్రజాపక్షం/కరీంనగర్:** రంగుల పండుగ హోలీని ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో చట్టబద్ధంగా వేడుకలు జరుపుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు. ఇతరుల అనుమతి లేకుండా వారిపై రంగులు లేదా నీరు చల్లడం నేరం. మహిళలు, వృద్ధులు మరియు పిల్లల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి. బలవంతంగా రంగులు పూసే వారిపై కఠిన చర్యలు ఉంటాయి.మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రింక్ అండ్ డ్రైవ్ ) పూర్తిగా నిషేధం. మోటార్ సైకిళ్లపై ట్రిపుల్ రైడింగ్, మితిమీరిన వేగం, స్టంట్లు చేసే వారి వాహనాలను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. హోలీ సాకుతో ఈవ్‌టీజింగ్ లేదా మహిళలను వేధించే వారిపై నిఘా ఉంచడానికి ప్రత్యేక పోలీసు బృందాలను (షీ టీమ్స్) మోహరించినట్లు తెలిపారు. అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్స్ వాడకూడదన్నారు. సోషల్ మీడియాలో పుకార్లు వ్యాప్తి చేసినా, మతపరమైన ఉద్రిక్తతలు పెంచే పోస్టులు పెట్టినా ఐటీ చట్టం ప్రకారం కఠినంగా శిక్షించబడతారని తెలిపారు.

## పాఠశాలలో పూర్తిస్థాయి అటెండర్‌ను నియమించాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పోతారం గ్రామంలోని హైస్కూల్ కు పూర్తి స్థాయి అటెండర్ సబార్డినేటర్ ను నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు.గతంలో సబార్డినేటర్ గా వెంకట అఖిలేశును పోతారం హైస్కూలుకు ఏడాది క్రితం నియమించగా, కొద్ది రోజుల వ్యవధిలోనే ఎంపీడీఓ కార్యాలయానికి డిప్యూటేషన్ పై బదిలీ చేశారు.దీంతో పాఠశాలలో ఇబ్బందులు ఎదురు కావడంతో పలుమార్లు అధికారులకు, ఉపాధ్యాయులు,నాయకులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదని గ్రామస్తులు ని వరించారు. అయితే ఎంపిడిఓ కార్యాలయంలో పని చేస్తున్న శాశ్వత సిబ్బందిని డిప్యూటేషన్ పై మరోచోటకు పంపిస్తున్నప్పటికీ గతంలో పోతారం హైస్కూల్ కు నియమించిన సబార్డినేటర్ వెంకట అఖిలేశకు మాత్రం స్థాన చలనం కల్పించడం లేదని చెబుతున్నారు.ఇప్పటికైనా డిప్యూటేషన్ రద్దు చేసి పూర్తి స్థాయిలో పోతారం హైస్కూల్ కి పంపించాలని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా అధికారులను కోరుతున్నారు.

## రాహుల్‌గాంధీని కలిసిన ఎమ్మెల్యే కుటుంబసభ్యులు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఏఐసిసి అగ్ర నాయకులు రాహుల్‌గాంధీని వికారాబాద్‌లో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ తన కుటుంబసభ్యులతో కలిశారు. సోమవారం వికారాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నూతన జిల్లా అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులకు శిక్షణ తరగతులు నిర్వహించగా, అనంతరం జరిగిన పిఏసి సమావేశంలో రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్, కుమారుడు కలిశారు.

## మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన మైలారపు లింబాద్రిని చైతన్య నగర్ వాడకట్టు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షుడు పుల్లూరి నవీన్ శాలువా కప్పి, గజ మాలలు వేసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, 18వ వార్డ్ కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్ లను కూడా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పుల్లూరి నవీన్ మాట్లాడుతూ, ఆర్యవైశ్య సమాజానికి చెందిన మైలారపు లింబాద్రి తొలిసారిగా మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నిక కావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో పట్టణం సర్వాంగ సుందరంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, త్వరలోనే మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించి 17వ వార్డు అభివృద్ధితోపాటు మెట్‌పల్లి పట్టణ ప్రణాళికకు రూపకల్పన చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్మి రవి,చైతన్య నగర్ వాడకట్టు సంఘ సభ్యులు పట్టణ ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు,తదితరులు పాల్గొన్నారు.

## పని చేయించుకున్నా పైసలియ్యలేదని కలెక్టర్‌కు ఫిర్యాదు

**ప్రజాపక్షం/వీణవంక:** రాష్ట్రవ్యాప్తంగా కులగణన సర్వే చేపట్టగా పనిచేసిన వారికి అట్టి డబ్బులు రాలేదని వీణవంక మండలం బొంతుపల్లి సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్‌లు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ చిత్రా మిశ్రాకు ఫిర్యాదు చేశారు. అనంతరం బావు సంపత్, చదువు జితేందర్‌రెడ్డి మాట్లాడారు. 2024 చివరలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కుల, సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య తదితర అంశాలతో కూడిన సమగ్ర సర్వే చేయడం అందరికీ విధితమేనన్నారు. అట్టి సర్వేలో భాగంగా వీణవంక మండలంలో మండల స్థాయి అధికారులను సూపర్‌వైజర్లుగా పంచాయతీ కార్యదర్శులు, విఎ, అంగన్‌వాడీ , ఉపాధ్యాయులను, ఫీల్డ్ అసిస్టెంటులు తదితరులను ఎన్యుమరేటర్లుగా , ప్రభుత్వ ప్రవేట్ వారిని డాటా ఎంట్రీ ఆపరేటర్లుగా మొత్తం 280 మందికి పైగా ప్రభుత్వం చేపట్టిన సర్వేలో పనిచేశారని జితేందర్ రెడ్డి అన్నారు. సూపర్‌వైజర్లకు, ఎన్యుమరేటర్లకు రూ.12500 చొప్పున, డాటా ఎంట్రీ వారికి ఒక ఫామ్‌కు ప్రభుత్వం వారికి రూ.15, ప్రైవేట్ వారికి రూ.30లు ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. వీణవంక మండలంలో పనిచేసిన వారికి రూ.20 లక్షలు రావాల్సి ఉందన్నారు. ఒక్క డాటా ఎంట్రీ చేసిన 135 మందికి రూ.493200 రావాలని, అందులో ప్రైవేట్ వారే చాలా మంది ఉన్నారని తెలిపారు. జిల్లా అంతటా ఇదే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. వెంటనే అట్టి డబ్బులు అందేలా చూడాలని కలెక్టర్‌ను వారు కోరారు.

## వీణవంకలో అంగన్‌వాడీ పిల్లలకు యూనిఫామ్ పంపిణీ



**ప్రజాపక్షం/వీణవంక:** వీణవంక మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో సోమవారం ఆరోగ్యలక్ష్మి నూతన కమిటీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ పిల్లలకు గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్‌వాడీల బలోపేతానికి ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గుడ్లు, పాలు, పౌష్టికాహారం, బాలామృతం, కురుకురేలను అందిస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గర్భిణీ మహిళలు, బాలింతలు, పిల్లలకు ఆరోగ్య సంరక్షణకు సరైన సమయంలో టీకాలు అందించాలని, అంగన్‌వాడీ కేంద్రాలను ఉపయోగించుకుని, ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందాలన్నారు. ప్రీస్కూల్ పిల్లలకు ఏకరూప దుస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్‌తో పాటు గ్రామ కార్యదర్శి యశోద, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశాలు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు తదితరులున్నారు.

## కమనీయం వెంకటేశ్వర స్వామి కల్యాణం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో ప్రతి సవత్సరం వార్షికంగా అతిపురతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు హోలీ కి ముడు రోజుల ముందు నుండి ప్రారంభమైయి.అంగ రంగ వైభవంగా జరుగుతాయి.సోమవారం గ్రామస్తులు దాతల సహకారం తో దేవలయకమిటీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఎర్పాట్లు చేయగా ఖానపూర్ వాస్తవ్యులు యజ్ఞ అర్చకులు చక్రపాణి అగమనరసింహ మూర్తి చార్యులు ల కరకములచే స్వామి వారి కళ్యాణం జరిగింది. ముడు రోజులు గా స్వామి వారి అలయం లో లోక కళ్యాణం కోసం జరుగుతున్న యజ్ఞం పూర్ణ హృతి చేశారు.అనతరం అలయం లో అలయ బలిహరణ కార్యక్రమం నిర్వహించారు. అనతరం స్వామి వారిని ప్రత్యేక పల్లకి లో బజాబజంత్రిలతో ఎదుర్కొంటూ మండపంలో పంచామృత అభిషేకం నిర్వహించి వేదమంతుడు చరణ మధ్వ ,కల్యాణ మండపంలో కోలువుదిర్చి శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మల కు కళ్యాణం నిర్వహించారు.కళ్యాణం అనతరం మహిళలు ఓడిబియ్యం సమర్పించారు.భక్తులు ప్రత్యేక మెక్కులు చెల్లించు కున్నారు.దేవలయ కమిటీ అధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. అలయం వేంకటేశ్వర స్వామి వారిని భక్తులులు ప్రత్యేక పుజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తరి రామనుజం, ఉపసర్పంచ్ బర్మ



మల్లయ్య,యామపూర్ సహకారసంఘ మాజీచైర్మన్ అంకతి రాజన్న , మాజీ సర్పంచ్ సున్నం నవ్యశ్రీ,మాజీ ఎంపిటిసి లు దేశెట్టి మమత,పెంట లక్ష్మీ , అర్చకులు మంత్ర రాజం శ్రీనివాస్ చార్యులు,మంత్రరాజం జానకి రామకృష్ణ చార్యులు,మంత్రరాజం అరవింద్ కృష్ణాచార్యులు, సాముజి నవిన్ చార్యులు ,నాయకులు సున్నం సత్యం, పెంట లింబద్రి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్ ,పోతరాజు శివరాజం,దేశెట్టి రాజరెడ్డి,గుజ్జ గంగాధర్, లోక సురేష్, అరె రమేష్, గుమ్మల నరేష్,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న, అలయకమిటీ అధ్యక్షుడు కోబ్బజి లక్ష్మీ నర్సయ్య, ఉపాధ్యక్షుడు రాదరపు రవి,కోశాధికారి అరె లింగరెడ్డి, రైటర్ రెడ్డవేన లక్ష్మీ నర్సయ్య, బస మల్లేశ్,కుమ్మరి పెల్లి నరేష్, నలిమేల రాజేందర్, వనతడుపుల శ్రీనివాస్, నాంపల్లి గణేష్, అకు రాజేశ్,మైలరపు గంగారాం, అల్లకొండ కిషన్,గుగ్గలత్ రాజేంధర్,బర్మం రాజగంగారాం,అకు చిన్న రాజం,మంగ్లారపు వినోద్, సుద్దాల రెడ్డి భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణానికి చెందిన బోరగల్ల శ్రీకాంత్ మమత పెండ్లి రోజును పురస్కరించుకుని పట్టణంలో నివసిస్తున్న సంచార కుటుంబాలకు సోమవారం నిత్యావసర సరుకులు పప్పు,నూనె, పాలు,దోస కాయలు తదితర సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పెళ్లిరోజు, పుట్టినరోజు వేడుకలకు ఆడంబరాలకు వెళ్లకుండా ఇలా నిరుపేదలకు సహాయం చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగుల శ్రీనివాస్,మహేష్,గంగారెడ్డి,అభిరామ్,రాజశేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరుకి కృషి



**ప్రజాపక్షం/మల్లాపూర్:**ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డిని బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాదులోని ఎమ్మెల్సీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గొర్రెపల్లి గుండంపెల్లి మొగిలిపేట గ్రామాలలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలల లో మౌలిక వసతులు గదులు మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అలాగే ఇటీవల పలు గ్రామాలకు చెందిన వ్యక్తులు అనారోగ్యానికి గురై ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోగా అట్టి దరఖాస్తు ఫారాలను ఎమ్మెల్సీ కి అందజేశారు.

## భూ రీ సర్వే ప్రారంభించిన అధికారులు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :**పునరావాస గ్రామమైన నడి కూడా గ్రామంలో భూభారతి భూ సర్వేలో భాగంగా సోమవారం నుండి అధికారులు సర్వే ప్రారంభించారు. నడికుడ గ్రామ సరిహద్దులు నిర్ణయించే పనిలో అధికారులు నిమగ్నం కాగా గ్రామ సర్పంచ్ తూర్పు సమత రాజన్న కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ ఆవుల రాజేష్ రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులుతదితరులున్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సర ఐదవ రోజు పరీక్ష ప్రశాంతం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ఐదవ రోజు సోమవారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.ఐదవ రోజు ఇంటర్ మొదటి సంవత్సరం మ్యాథమెటిక్స్ / బాటని/ పొలిటికల్ సైన్స్ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (5780) మంది హాజరు కావాల్సి ఉండగా, (5613)మంది హాజరు కాగా,(167) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఐదవ రోజు 97 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కొలువు దీరిన నూతన పాలకవర్గం




**ప్రజాపక్షం/రాయికల్:**రాయికల్ పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్‌పాలకవర్గం సోమవారం బాధ్యతలు స్వీకరణ చేపట్టింది. ఈ సందర చైర్మన్ ఛాంబర్ లో రెండవ పురపాలక సంఘం చైర్మన్ పురపాలక సంఘ భవనం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్సీ ఎల్ రమణ సమక్షంలో చైర్మన్ కట్కం రవీందర్ గా భాధ్యత స్వీకరించి ఫైల్ పై సంతకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మౌలిక సదుపాయాల కల్పన యే లక్ష్యంగా పనిచేస్తూ అభివృద్ధి కోసం అందరి సహకారంతో ముందుకు సాగుదాం అని అన్నారు.వార్డుల వారీగా కౌన్సిలర్ ల సహకారంతో కాలనీలలో సమస్యలు అన్నీ తీర్చుతామని అన్నారు.అనంతరం వైస్ చైర్మన్ సౌజన్య మాట్లాడుతూ రాయికల్ పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని పుర ప్రముఖుల విలువైన సలహాలు సహకారంతో ప్రజా సమస్యలన్నీ తిరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీ చైర్మన్ దావా వసంత కౌన్సిలర్ లు తోపారపు ప్రశాంతి,వేముల మౌనిక , బత్తిని మహేశ్వరి మచ్చ గంగా లక్ష్మి కునారపు మానస ,ఎలిగేటి లతిక భూక్యా రాకేష్ నాయక్, పల్లికొండ గంగాధర్ ,కల్లేడ ధర్మపురి పుర్రె శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/జగిత్యాల :**మహనీయులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడుచుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుదిళ్ల శ్రీపాద రావు 87వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ హాజరై శ్రీపాద రావు చిత్ర పటానికి పూల మాలల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి నిష్పక్షపాతంగా వ్యవహరించిన గొప్ప ప్రజా నాయకుడు శ్రీపాద రావు అని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లత, రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, జడ్పీ సీఈవో గౌతం రెడ్డి, డీఆర్‌డీవో రఘు వరన్ తదితరులు ఉన్నారు. అలాగే ఎస్పీ కార్యాలయంలో శ్రీపాద రావు జయంతి వేడుకల్లో ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. శ్రీపాద రావు చిత్ర పటానికి ఎస్పీ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అసెంబ్లీ స్పీకర్‌గా వ్యవహరించిన శ్రీపాద రావు సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ డీఎస్పీ వెంకట రమణ, ఆర్‌ఐలు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఇన్స్‌ఫెక్టర్లు శ్రీనివాస్, ఆరీఫ్‌అలీ ఖాన్, రవీందర్, శ్రీధర్ తదితరరులు ఉన్నారు.

# మహనీయుల జీవితాలు వ్యక్తిత్వ వికాస పాఠాలు: కలెక్టర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి :**మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలలో డిసిపి రాంరెడ్డి తో కలిసి పాల్గొన్నారు.దుదిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి దుదిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల శ్రీపాదరావు అని, న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని, నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాద రావు అని అన్నారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# 5వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు సమర్పించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:** స్పో ర్ట్స్ పాఠశాలలో 5వ తరగతి ప్రవేశం కోసం ఆసక్తి గల గిరిజన బాల, బాలికలు తమ దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కరీంనగర్ కార్యాలయంలో సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి యన్.దివాకర్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ అర్హత గల గిరిజన విద్యార్థిని, విద్యార్థులను వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయిన్ పల్లి, హైదరాబాద్, స్పోర్ట్స్ పాఠశాలలలో బ్యాక్ లాగ్ మొత్తం 21 ఖాళీలు 2026 27 సంవత్సరమునకు గాను 6వ తరగతి లో 9 ఖాళీలు లంబాడ బాలురు1, బాలికలు 2, కోయ బాలురు1, గోండు బాలురు1, కోలం బాలురు1, చెంచు బాలికలు2, నాయక్ పోద్ బాలురు1 ,7వ తరగతిలో 5 ఖాళీలు, గోండు బాలికలు1, కోలం బాలురు1, చెంచు బాలురు1, నాయక్ పోద్ బాలికలు1, బీసీ బాలురు1, ఎనిమిదో తరగతిలో 5 ఖాళీలు, లంబాడ బాలికలు3, చెంచు బాలికలు1 ఎస్సీ బాలికలు1,9వ తరగతిలో లంబాడ బాలురు 2 ఖాళీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని ఆసక్తి గల గిరిజన బాల, బాలికలు తమ దరఖాస్తులు ఈనెల 12లోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కరీంనగర్ కార్యాలయ పని వేళల్లో సమర్పించాలని, విద్యార్థుల వయస్సు 2026ఆగస్టు 31 నాటికి (9) నుండి (11) సంవత్సరాల లోపు ఉండాలని జిల్లా స్థాయి కమీటి ద్వార దేహ దారుఢ్య పరీక్షల అనంతరం ఎంపిక చేయబడుతుందని, 13మార్చి నుంచి 18 మార్చి వరకు ఎంపిక ప్రక్రియ ఉంటుందని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 8686451313 నందు సంప్రదించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డివిజన్ ఆర్‌డిఓగా బాధ్యతల స్వీకారం

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి డివిజన్ నూతన ఆర్డీవోగా జి. నరసింహారావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందిస్తూ రెవెన్యూ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.నూతన ఆర్డీవో జి. నరసింహారావు ప్రభుత్వ విధానాల ప్రకారం ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని సమర్థవంతంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన బంజారా నాయకులు

**ప్రజాపక్షం/రాయికల్ :** తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ని ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో జగిత్యాల జిల్లా బంజారా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలోని గిరిజన బంజారా భవన్ అభివృద్ధి గురించి నిధులు కేటాయించాలని అదే విదంగా 33 కె వి లైన్ మార్చాలని విన్నవించు వించుకున్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి కచ్చితంగా చేయిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని 25 లక్షల నిధులు కేటాయించాలని విన్నవించుకోగా అభివృద్ధి కి సహకరించడం జరిగింది .ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు లావుడ్యా సురేంధర్ నాయక్, జవహర్ లాల్ నాయక్, గోపాల్ నాయక్, నరేందర్ నాయక్,లచ్చ నాయక్, మురళి, ప్రవీణ్ ,సాగర్ నాయక్,గణేష్ నాయక్,తిరుపతి నాయక్, వినోద్ నాయక్ ,తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

**ప్రజాపక్షం/జగిత్యాల :**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి అని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 62 మంది హాజరై తమ వినతులను కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంతో పాటు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోవడానికి ప్రజావాణికి వస్తారన్నారు. అధికారులు ప్రజల వద్ద స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజగౌడ్, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, జడ్పీ సీఈవో గౌతం రెడ్డి తదితరులు ఉన్నారు.

## కన్నుల పండుగగా వేణుగోపాల స్వామి కల్యాణం

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ మండలంలోని చింతలూరు గ్రామంలో శ్రీ శ్రీ వేణు గోపాల స్వామి దేవాలయం ద్విదశాబ్ది వార్షికోత్సవం పురస్కరించుకుని సోమవారం ఘనంగా జాతర వేడుకలను నిర్వహించారు.ప్రముఖులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణు గోపాల స్వామి కళ్యాణం మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరిగింది.బహ్మనోత్తముల వేదమంత్రాలు సాక్షిగా భక్తులు సందోహం నడుమ గోవిందా గోవిందా హరి అనే నామస్మరణ తో ప్రాంగణం మరుమోగగా దేవి దేవతలు భువికి దిగివచ్చే సాక్షాత్కరించినట్లు కన్నుల విందుగా దేవి దేవేరుల కళ్యాణ మహోత్సవం జరిగింది. రాయికల్ బోర్ణపల్లి వస్తాపూర్ వడ్డే లింగాపూర్,గ్రామాల తదితర గ్రామల భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మక్కల సాయికుమార్, గ్రామ సర్పంచ్ బానోత్ వనిత ,ఉప సర్పంచ్ అల్లేపు నర్సయ్య, బానోత్ రమేష్,పూజారులు చెరుకు మహేశ్వర శర్మ,మెహన్ రావు,ఓరుగంటి వేంకటేశ్వర రావు,అల్లల అంజిత్, మాజీ సర్పంచ్ అనుపురంశ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మా తీర్మానాన్ని అమలు చేసి విధుల్లోకి తీసుకోవాలి



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** రేగుంట వివో ఏ గా ఎన్నుకున్న ఇనుగుర్తి సరితను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ రేగుంట గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యురాలు ఎంపిడిఓ కార్యాలయానికి సోమవారం తరలివచ్చారు. కాగా మహిళలు వచ్చే సమయానికి ఎంపీడీవో అందుబాటు లేకపోవడంతో కార్యాలయ ముందు గంటకు పైగా వేచిచూసినా రాకపోవడంతో కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రాన్ని అందించారు. అధికారుల ఆదేశాల మేరకు సరితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తమ గ్రామ పంచాయతీ, మహిళా సంఘాల తీర్మానాన్ని ఉన్నత స్థాయి అధికారులకు అందజేసి సరితను వీధుల్లో కొనసాగేలా చొరవ చూపాలని మహిళలు తెలిపారు. అలాగే ఐకెపి కార్యాలయంలో ఏపీఎం ను కలవడానికి వెళ్లగా అక్కడ కూడా ఎవరూ లేకపోవడంతో వెలుతురు వెళ్లిపోయారు.ఈ కార్యక్రమం రేగుంట మహిళలు ఉన్నారు.

# ప్రకృతి రంగులతో హోలీ సంబరాలు

**ప్రజాపక్షం/తిర్యాణి :** కొమురం భీం జిల్లా తిర్యాని మండలంలో హోలీ పండుగ ఈసారి ప్రకృతి రంగులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రసాయన రంగులకు దూరంగా ఉండాలని భావించిన గ్రామస్తులు సంప్రదాయ పద్ధతులను అనుసరిస్తూ సహజ సిద్ధంగా తయారు చేసిన రంగులతో హోలీ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. తిర్యాని పరిసర అటవీ ప్రాంతాల్లో ఈ సీజన్‌లో విరబూసే మోదుగ పువ్వులు గ్రామాల్లో హోలీ సంబరాలకు కొత్త అందాన్ని తీసుకొచ్చాయి. ఎర్రటి వర్ణంతో మెరిసే మోదుగ పూలను సేకరించి సహజ రంగుల తయారీలో వినియోగించడం ప్రత్యేకంగా కనిపించింది. అలాగే గోగు పువ్వులను కూడా రంగుల తయారీలో ఉపయోగించారు. హోలీకి ముందుగానే యువత, మహిళలు అడవులకు వెళ్లి మోదుగ పూలను సేకరించి వాటిని నీటిలో నానబెట్టి, ఉడకబెట్టి కాషాయం రంగును తయారు చేశారు. కొందరు పూలను ఎండబెట్టి పొడిలా చేసి నీటిలో కలిపి సహజ రంగులను సిద్ధం చేసుకున్నారు. మార్కెట్‌లో లభించే రసాయన రంగులు చర్మ సమస్యలకు దారితీసే అవకాశాలు ఉండటంతో సహజ రంగుల వినియోగానికి గ్రామాల్లో ప్రాధాన్యం పెరిగింది.



ప్రకృతి నుంచి లభించే పూలతో తయారైన రంగులు ఆరోగ్యానికి హానికరం కాకపోవడంతో పాటు సంప్రదాయాలను కొనసాగించే ప్రయత్నంగా ఈ విధానం మారింది. ప్రకృతి పరిరక్షణ సందేశాన్ని ఇస్తూ పర్యావరణానికి హాని కలగకుండా హోలీ పండుగను జరుపుకోవడం తిర్యాని ప్రాంతంలో ప్రత్యేకతగా నిలిచింది. వేడుకల్లో యువత, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయ హోలీ సంబరాలకు కొత్త ఊపు తీసుకొచ్చారు.

## ఎన్నికల హామీ నెరవేర్చిన సర్పంచ్

**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** మండలంలోని పెంచికలపేట్ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి సర్పంచ్ షేక్ ఉస్మాన్ ముందడుగు వేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎంఎల్‌సి దండే విఠల్ సహకారంతో గ్రామంలో నూతన బోరు బావి పనులను సోమవారం ప్రారంభించారు. గ్రామ పెద్దల సమక్షంలో కొబ్బరికాయ కొట్టి బోరు డ్రిల్లింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని, నీటి సమస్యను పూర్తిగా పరిష్కరించే దిశగా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రత్యేక చొరవ తీసుకుని నిధుల మంజూరులో సహకరించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్, గ్రామ నాయకులు తిరుపతి, కృష్ణా, రమేష్ పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం వీడ్కోలు సమావేశం, వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. త్వరలో పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు తోటి విద్యార్థులు సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యా సంవత్సర వార్షిక నివేదికను ప్రధానోపాధ్యాయురాలు టి. విజయనిర్మల సమర్పించారు. ఈ ఏడాది వివిధ పోటీలు, కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలకపల్లి సర్పంచ్ భక్తు రామచందర్, రాచకొండ కృష్ణ, నాగేశ్వరరావు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ స్వప్న, ఉప సర్పంచ్ టకిరే అనిల్ కుమార్, బండి ప్రభాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యాయులు యాదగిరి, గంగాభవాని, భాగ్యశ్రీ, ఉజ్వల, ఆత్మారాం, సమ్మయ్య, ధనరాజ్, సంతోష్, లక్ష్మి, భారతి, నాగరాణి, ఈశ్వరరావు, మౌనిక, ఆఫ్తాబ్, విజయ్, సుజాత, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నిరుద్యోగ కళాకారులకు ఉపాధి కల్పించాలి



**ప్రజాపక్షం/నస్పూర్/శ్రీరాంపూర్ :** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిరుద్యోగ కళాకారులకు తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ వృద్ధులైన కళాకారులకు పింఛన్లు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కళాకారులకు సముచిత స్థానం కల్పించాలని, రాబోయే బడ్జెట్ లో వీరి సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారుల మాదిరిగానే కళాకారులకు కూడా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా కళా ప్రదర్శనలు నిర్వహించేలా డిపిఆర్ఓ ద్వారా అవకాశాలు కల్పించాలని, సాంస్కృతిక సారథిలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు రేగుంట చంద్రశేఖర్, మిట్టపల్లి పాల్, గంగారామ్, బియ్యాల ఉపేందర్, చొప్పదండి కిషన్, రాజేందర్, బొంకురి రామచందర్, రవి, పుష్ప, రమ్య పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికులు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/జన్నారం :** గల్ఫ్ ప్రాంతంలో ఇరాన్ చర్యల నేపథ్యంలో తలెత్తే పరిస్థితుల పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య సూచించారు. సోమవారం జన్నారంలో ఆయన మాట్లాడుతూ అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు భయాందోళన చెందకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు. అత్యవసర సహాయం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్లు 80046342, +971 543090571లను వినియోగించుకోవాలని తెలిపారు. సైబర్ మోసాలపై కూడా కార్మికులు జాగ్రత్తగా ఉండాలని, ఎమిరేట్స్ ఐడి వివరాలు అడిగే కాల్స్ పట్ల వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని హెచ్చరించారు. దుబాయ్, గల్ఫ్ ప్రాంతాలకు సంబంధించి సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారం, పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప రద్దీ ప్రాంతాలకు వెళ్లవద్దని, కార్మికులు ఒకరికొకరు సహకరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుఎఇ, దుబాయ్ శాఖ అధ్యక్షుడు రాజు గౌడ్ ఎరుకల పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** దివంగత మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సోమవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శ్రీపాదరావు శాసనసభ్యునిగా, స్పీకర్‌గా పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. రాజకీయాల్లో అజాత శత్రువుగా ఉంటూ నిత్యం ప్రజలతో మమేకమయ్యే వారని గుర్తుచేశారు. స్వగ్రామం ధన్వాడలో సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన శ్రీపాదరావు మంథని నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన నిబద్ధత అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం ఎన్ సత్యనారాయణ, ఏజీఎం సుమలత, డీవై పీఎం కిరణ్ కుమార్, సీనియర్ పీఓలు మురళి, సురేందర్, ప్రశాంత్, పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మ, సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి, ఐటీ సీనియర్ ప్రోగ్రామర్ శ్రీనివాస్, పిట్ కార్యదర్శి సందీప్, అధికారులు పాల్గొన్నారు.

## ఐదేళ్లుగా మినరల్ ప్లాంట్ మూత



**ప్రజాపక్షం/తిర్యాణి :** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణలో డిఐఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ గత ఐదేళ్లుగా మూతపడి ఉండటంపై గిరిజన ఆదివాసి నాయకుడు శివప్రసాద్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు శుద్ధమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ కొద్ది రోజులు మాత్రమే పనిచేసి నిర్వహణ లోపంతో నిలిచిపోయిందని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన యంత్రం పనికిరాకుండా పడి ఉండటం దురదృష్టకరమన్నారు. ఇది ప్రజాధనాన్ని వృథా చేయడమే కాకుండా గిరిజనుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించడమేనని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి ప్లాంట్‌ను పునరుద్ధరించిపునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. డిఐఎఫ్ నిధుల వినియోగంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## విద్యార్థుల వెనుకబాటుపై ప్రత్యేక బోధన

**ప్రజాపక్షం/కౌటాల :** పరీక్షల ద్వారా విద్యార్థుల విద్యా స్థాయిని గుర్తించి, వెనుకబడిన అంశాలపై ప్రత్యేక ప్రణాళికలతో బోధన సాగించాలని మండల విద్యాధికారి జి. హనుమంతు ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం కౌటాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీస్ (ఎఫ్ఎల్ఎస్) మాక్ టెస్ట్3ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నేర్చుకునే సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పరీక్షలు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ ఎంఎల్ఎ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/తిర్యాణి :** మాజీ ఎంఎల్ఎ ఆత్రం సక్కు జన్మదిన వేడుకలను తిర్యాణి మండలంలోని మంగి పటేల్ గూడా, మంగి పాత గూడా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పలకలు, నోట్‌బుక్స్, ఇతర విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఆత్రం సక్కు ప్రజలకు అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన మరింత కాలం ప్రజాసేవలో కొనసాగాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంగి పటేల్ గూడా సర్పంచ్ రాయిసిడాం వినోద్, ఉప సర్పంచ్ కనక శ్రీకాంత్, గ్రామ పటేల్ రాయిసిడాం అచ్చుత్ రావు, మాడవి మోపతి, మాడవి భీంరావు, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివేకానంద పాఠశాలలో హోలీ సంబరాలు



**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండలం కలమడుగు గ్రామంలోని వివేకానంద పాఠశాలలో సోమవారం ముందస్తు హోలీ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హోలీ పండుగ విశిష్టతను చాటుతూ ప్రదర్శించిన నాటిక అందరినీ ఆకట్టుకుంది. పండుగ వెనుక ఉన్న సోదరభావాన్ని, సత్సంకల్పాలను విద్యార్థులు తమ ప్రదర్శన ద్వారా వివరించారు. పాఠశాల కరెస్పాండెంట్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన రంగులతోనే పండుగ జరుపుకోవాలని, రసాయన రంగులకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ గౌడ్, ఇన్చార్జి తిరుపతి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చలగాటమా..?

### మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల నరకయాతన



**ప్రజాపక్షం/చెన్నూరు :** చెన్నూరు పట్టణంలోని ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు అధికారుల అలసత్వం కారణంగా జైలును తలపించే గదుల్లో తీవ్ర అవస్థలు పడుతున్నారు. గాలి, వెలుతురు లేని గదులు, కిందనే రసాయనాల దుకాణం ఉన్న అద్దె భవనంలో పాఠశాల నిర్వహించడం విద్యార్థుల ఆరోగ్యానికి శాపంగా మారింది. పాత బస్టాండ్ ఆవరణలోని ఒక ప్రైవేటు భవనంలో నడుస్తున్న ఈ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కిటికీలు లేని ఇరుకైన గదుల్లో గాలి చొరబడక, వెలుతురు సరిగ్గా లేక విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణి చూస్తుంటే మా పిల్లలు కాదు గదా అనే తీరుగా ఉందని, విద్యార్థుల సంక్షేమం కంటే భవన యజమాని ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**రసాయనాల వాసనతో అనారోగ్యం**

పాఠశాల భవనం కింది అంతస్తులో ఫర్టిలైజర్ షాపు ఉండటంతో ఆ రసాయనాల దుర్వాసన రోజంతా పై అంతస్తులకు వ్యాపిస్తోంది. దీనివల్ల విద్యార్థులు తలనొప్పి, వాంతులు వంటి సమస్యలతో తరచూ అనారోగ్యం బారిన పడుతున్నారు. ఎరువుల దుకాణంలో కొద్దిసేపు ఉన్నవారికే ఇబ్బందిగా ఉంటుందని, అలాంటిది చిన్నారులు రోజంతా అదే వాతావరణంలో గడపడం వారి ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల తీరుపై తల్లిదండ్రుల మండిపాటు**

ఈ సమస్యపై పలుమార్లు తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. భవనం మారుస్తామని చెబుతున్నారే తప్ప ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పత్రికల్లో కథనాలు వచ్చినా అధికారుల్లో చలనం లేకపోవడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కనీసం వచ్చే విద్యా సంవత్సరం నాటికైనా గాలి, వెలుతురు ఉన్న సురక్షితమైన భవనంలోకి పాఠశాలను మార్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



## సత్యానంద సరస్వతి స్వామీజీ శతజయంతి వేడుకల్లో ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని బ్రహ్మేశ్వర్ గ్రామంలో నిర్వహించిన సత్యానంద సరస్వతి స్వామీజీ 100వ శతజయంతి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామీజీకి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బాగాపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ లక్ష్మి నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని భక్తులతో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఉపాధి హామీ పనులు

**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని హిప్నెల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. స్థానిక సర్పంచ్ గంగాసాగర్ శివ్ రామ్, పూజలు చేసి అధికారికంగా శ్రీకారం చుట్టారు. గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఈ పథకం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్, వార్డు సభ్యులు, నాయకులు,ఉపాధి కూలీలు, పాల్గొన్నారు.

## వరకట్నం,గృహహింస కేసునమోదు

**ప్రజాపక్షం/వీర్నపల్లి :** మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన మాలోతుతిరుపతితో సహ అత్త,మామలపై కేసునమోదు చేసినట్లు వీర్నపల్లి ఎస్సై వి.లక్ష్మణ్ మీడియా ప్రకటలో తెలిపారు.వివరాల్లోకి వెళితే గతకొన్నిరోజులుగా అదనపు కట్నం తీసుకురావాలని వేధించగా భాదితురాలి అత్త గోరి,లింబ,తనభర్త తిరుపతిలపై పోలీసులకు పిర్యాదు కాగ గృహహింస,వరకట్నం కేసు సోమవారం నమోదైందని పోలీసులు తెలిపారు.

# మహిళల భద్రతపై అవగాహన.. పోష్ చట్టంపై పరీక్ష

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో మహిళా భద్రత, హక్కుల పరిరక్షణపై సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మదర్ థెరిసా ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోష్2013) పై అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు వ్రాత పరీక్షలు చేపట్టారు. ఈ పరీక్షలను ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ప్రశ్నాపత్రాలను అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో వేధింపులు ఎదురైతే పోష్ చట్టం ద్వారా న్యాయం పొందే అవకాశం ఉందన్నారు. మహిళలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురిని అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున పురస్కారాలతో గౌరవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం అశోక్, మదర్ తెరిసా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు కె.భువనేశ్వరి, అధికారులు సరిత, నవనీత, రవళి, రూపలత, అనిత, రమణకుమారి, సత్యనారాయణ పాల్గొన్నారు.



# బైంసా రసాయన శాస్త్ర అధ్యాపకుడు రఘునాథ్‌కు డాక్టరేట్

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మరో గర్వించదగిన ఘట్టం చోటుచేసుకుంది. రసాయన శాస్త్ర విభాగంలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కె.రఘునాథ్ ప్రతిష్టాత్మక డాక్టరేట్(పిహెచ్.డి) పట్టా అందుకుని కళాశాల ప్రతిష్టను జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రసిద్ధ విద్యాసంస్థ గ్లోకల్ యూనివర్సిటీ వారు ఆయనకు డాక్టరేట్ పట్టాను ఘనంగా ప్రదానం చేశారు.ఈ పరిశోధనలో అల్జీమర్ వ్యాధి చికిత్సలో అత్యంత క్లిష్టమైన సమస్యగా ఉన్న బ్లడ్ బ్రెయిన్ బారియర్ ను అధిగమించే విధంగా నానో టెక్నాలజీ ఆధారిత ఔషధ పంపిణీ విధానాలను అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యంగా తీసుకున్నారు. అల్జీమర్ వంటి తీవ్రమైన మానసిక వ్యాధుల చికిత్సలో ఔషధాలు మెదడుకు సరిగా చేరకపోవడం ఒక ప్రధాన సవాలు.ఈ నేపథ్యంలో డా.రఘునాథ్ పరిశోధన వైద్యరంగానికి కొత్త దిశను చూపించే విధంగా ఉంది.నానో పార్టికల్స్ ద్వారా ఔషధాలను సమర్థవంతంగా మెదడుకు చేరవేసే విధానం ఆయన పరిశోధనలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.కళాశాలకు గర్వకారణం డాక్టరేట్ సాధనతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల బైంసా ప్రతిష్ట మరింత పెరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కరుణ బుచ్చయ్య అధ్యాపక బృందం డా.కే.రఘునాథ్ ఘనంగా సన్మానించారు.పుష్పగుచ్చాలు అందించి శాలువాతో సత్కరించారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డా.రఘునాథ్ పరిశోధన విద్యార్థులకు స్ఫూర్తిదాయకం.ఆయన సాధన కళాశాల అభివృద్ధికి,పరిశోధనా వాతావరణానికి మరింత బలాన్నిస్తుంది అని అభినందించారు.



# ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం వేళ సామాజిక బాధ్యత

### అటవీ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం (మార్చి 3) పురస్కరించుకుని నిర్మల్ జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో మంగళవారం భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.జిల్లా అటవీ అధికారి(డి.ఎఫ్.ఓ) సుశాంత్ సుకుదేవ్ బోబడే ఆధ్వర్యంలో, జిల్లా వైద్యారోగ్య శాఖ (డి.యం అండ్ హెచ్ ఓ) సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమానికి బాసర సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్(సిసిఎఫ్) శర్వానన్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వన్యప్రాణుల సంరక్షణతో పాటు తోటి మానవుల ప్రాణాలను కాపాడటం కూడా ఒక సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరించిన ఆయన,అటవీ సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు.

**33 యూనిట్ల రక్త సేకరణ :** అటవీ శాఖ అధికారులు,సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.



ఈ శిబిరంలో మొత్తం 33 యూనిట్ల రక్తాన్ని సేకరించి వైద్య సిబ్బందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ ఎఫ్.డి.ఓ శ్రీమతి నాగిని భాను,ఖానాపూర్ ఎఫ్.డి.ఓ శ్రీ శివ కుమార్,అటవీ క్షేత్ర అధికారులు రామకృష్ణరావు, రాథోడ్ అవినాష్, శ్రీనివాస్ రెడ్డి, రాథోడ్ రమేష్,గీతారాణి, వైద్య సిబ్బంది, జిల్లా అటవీ శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అర్జునగుట్టలో గుడుంబా స్వాధీనం.. ముగ్గురిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/కోటపల్లి :** మండలంలోని అర్జునగుట్ట గ్రామంలో సోమవారం పోలీసులు నిర్వహించిన దాడుల్లో భారీగా గుడుంబా, తయారీ సామగ్రి పట్టుబడింది. కోటపల్లి ఎస్ఐ రాజశేఖర్‌కు అందిన ముందస్తు సమాచారం మేరకు సిబ్బందితో కలిసి గ్రామంలోని పలు అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో గుడుంబా విక్రయిస్తున్న ముగ్గురిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆకుదారి అనిల్ వద్ద 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 300 లీటర్ల బెల్లపు పానకాన్ని పోలీసులు అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అట్టేలా మల్లయ్య వద్ద 15 లీటర్లు, ఆకుదారి సదువలి వద్ద 10 లీటర్ల గుడుంబాను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ నిషేధిత గుడుంబాకు తావులేకుండా నిరంతరం నిఘా ఉంచుతామని హెచ్చరించారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## రెగ్యులర్ డి.డబ్ల్యూఒను నియమించాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** గత కొన్ని సంవత్సరాలుగా నిర్మల్ జిల్లాలో రెగ్యులర్ డి డబ్ల్యూ ఓ అధికారి లేకపోవడంతో జిల్లా దివ్యాంగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇసాక్ అలీ సోమవారం నిర్మల్ జిల్లాలోని సోషల్ మీడియా కార్యాలయంలో తమ ఆవేదన వెల్లబుచ్చుకున్నారు. కొత్త జిల్లాలతో అధికారులు ప్రజలకు దగ్గరవుతారు అని అనుకున్నమని, నిర్మల్ జిల్లాకు మాత్రం దివ్యాంగుల సంక్షేమాన్ని చేసే రెగ్యులర్ అధికారి లేకపోవడం చాలా ఇబ్బంది పడుతున్నామన్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి రెగ్యులర్ డి.డబ్ల్యూ ఓ అధికారిని నియమించాలని దివ్యాంగులు పేర్కొన్నారు. ఇందులో నిర్మల్ జిల్లా దివ్యాంగులు పేర్కొన్నారు. ఇందులో నిర్మల్ జిల్లా దివ్యాంగుల ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ ఉన్నారు.

# మంజులాపూర్ పాఠశాలలో అంబరాన్నంటిన హోలీ సంబురాలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని మంజులాపూర్ ఉన్నత పఠశాల ఆవరణలో సోమవారం ముందస్తు హోలీ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.రంగుల పండుగను పురస్కరించుకుని విద్యార్థినీ విద్యార్థులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ,పాఠశాల ప్రాంగణాన్ని రంగులమయంగా మార్చేశారు.పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ విద్యార్థులు చేసిన సందడితో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సిద్ద పద్మ మాట్లాడుతూ,హోలీ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటామని తెలిపారు.హోలీలో వాడే రంగులు మన జీవితంలో ఆనందాన్ని నింపాలని కోరుకుంటూ,ప్రకృతి సిద్ధమైన రంగులను వాడటం వల్ల కలిగే ప్రయోజనాలనుప విద్యార్థులకు తెలియజేశారు.ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్, చట్ల శ్రీనివాస్, సురేందర్, మోరే శ్రీనివాస్,మసియుద్దీన్,సత్తయ్య, విద్యారాణి, ఆశా కిరణ్, సునీత,రాజ్ కుమార్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



## మాజీ స్పీకర్‌కు నివాళి అర్పించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహిం చగా, కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**శ్రీపాదరావు చిత్రపటానికి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే..** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే,అదనపు, ఎస్పీ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో సి.ఐ లు రవి,నాగేశ్వరరావు, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థిపై దాడిని ఖండించిన బంజారా సేవా సంఘం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఇటీవల గిరిజన విద్యార్థి లావుడియా అజయ్‌పై పాఠశాల యజమాన్యం హరీష్ కుమార్ తీవ్రంగా కొట్టడాన్ని తెలంగాణ బంజారా సేవా సంఘం నిర్మల్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. పాఠశాలల్లో విద్యార్థులు గొడవ చేస్తే వారిని మందలించాల్సింది పోయి బూటు కాలు తోటి విచక్షణారహితంగా కొట్టడాన్ని తీవ్రంగా ఖండించింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్, మ్యాజిస్ట్రేట్ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది.అదేవిధంగా జాతీయ ఎస్టీ కమిషన్ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయడం జరిగింది.సంఘటన జరిగి వారం రోజులు అయినా సంబంధిత శాఖ అధికారులు కానీ గిరిజన సంక్షేమ అధికారులు కానీ చర్యలు తీసుకోకపోవడం బాధాకరమైన విషయమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం నాయకులు వేణుగోపాల్ నాయక్,మోహన్ నాయక్ అంబాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# ఖేలో ఇండియా క్రీడల్లో ఎల్లారెడ్డిపేట కైసవం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** కరీంనగరం క్రీడా మహోత్సవాలలో భాగంగా రాజన్నసిరిసిల్లాజిల్లా లో జరిపిన కబడ్డీ, వాలిబాల్ పోటీలలో సోమవారం నిర్వహించారు.ఈ పోటీలలో ఎల్లారెడ్డిపేట మండలం ప్రథమవిజేతగా నిలిచారు.ద్వితియ స్థానంలో దుమాల గ్రామటీం వాలీబాల్‌లో విజయం సాధించింది.కబడ్డీలో బండలింగంపల్లి గ్రామం విజేతగా నిలిచారు,కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట కొఆర్టినేటర్ దాసరిగణేష్‌పూర్ణిమ,మెరుగుజితెందర్‌రెడ్డి,సిరిసిల్లా కో ఆర్టినేటర్ పొన్నాలతిరుపతిరెడ్డి.సొలక్రాంతికిరణ్,రాజిరెడ్డి.నవీన్ యాదవ్,శ్రీకాంత్ ఉన్నారు.

# రాహుల్‌గాంధీని కలవటం సంతోషం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రాహుల్‌గాంధీని కలవడం సంతోషంగా ఉందని డీసీసీ నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ తెలిపారు. సంఘటన్ శ్రీజన్ అభియాన్‌లో డీసీసీ అధ్యక్షుల ట్రేనింగ్ క్యాంప్‌లో భాగంగా చివరి రోజు కాంగ్రెస్ అగ్రనేత ఎల్‌ఓపీ నాయకులు రాహుల్‌గాంధీ వారి ప్రెసెంటేషన్ ఇవ్వటంతో పాటు జిల్లా అధ్యక్షుల కుటుంబ సభ్యులతో ఫొటో సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ కార్పోరేషన్ డీసీసీ అధ్యక్షులు రామకృష్ణ కుటుంబ సభ్యులు పొటో సెషన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ కాంగ్రెస్ అధ్యక్షులతో దాదాపు నాలుగైదు గంటల సమయం వెచ్చించినట్లు రామకృష్ణ తెలిపారు. బొబ్బిలి హర్షిత, కుమారులు బొబ్బిలి రుద్ర కార్తికేయ, బొబ్బిలి రుషికారుణ్యలతో పాటు రవి, అక్షరలు ఫొటో సెషన్‌లో పాల్గొన్న వారిలో ఉన్నారు.

# భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/వీర్నపల్లి :** మండలంలోని ఎర్రగడ్డతండాకు చెందిన భానోతు తిరుపతి వారం క్రితం రోడ్డుప్రమాదానికి గురై మృతిచెందాడు.మృతుడు అంతకు ముందు ప్రైవేటు ఆసుపత్రిలో పని చేస్తూ మెడికల్ మార్కెటింగ్‌లో రాణించారు. మృతుని కుటుంబానికి ఆర్థికంగా మెడికల్ మార్కెటింగ్ సభ్యులు 56,400 రూపాయల నగదు తమకు తోచిన సహాయాన్ని భాదిత కుటుంబానికి సోమవారం అందచేశారు. మృతునికి భార్యసు స్మిత, కుమారుడు హవీశ్,కుమార్తె దేవిక ఉన్నారు. కరీంనగర్ జిల్లామెడికల్ మార్కెటింగ్ యూనియన్ సభ్యులు తాళ్ళబాబు సహాయం అందించిన వారిలో ఉన్నారు.

# చిన్నారుల ఆరోగ్యమే సమాజ భవిష్యత్తుకు పునాది

## 1వ వార్డ్ కౌన్సిలర్ గొర్రెతిరుమల గంగాధర్

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణ 1వ వార్డ్ గాంధీనగర్ కాలనిలో గల అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్ గొర్రె తిరుమలీ గంగాధర్.ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం సమాజ భవిష్యత్తుకు పునాది లాంటిందని,పిల్లకు సమతుల్యమైన శుభ్రమైన పోషకాహారం,సమయానుకుల టీకాలు,అనారోగ్య బారిన పడకుండా ఆరోగ్య పరీక్షలు ఎంతో అవసరమని,అదే విధంగా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తేనే పిల్లల శారీరకమానసిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా చిన్నారులకు మెరుగైన పోషకాహారం అందేలా కృషి చేయాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.అంతకు పూర్వం వార్డ్ కౌన్సిలర్ గా ఎన్నికైన మొదటి సారీ అంగన్వాడీ



కేంద్రనికి వచ్చిన సందర్భంగా కౌన్సిలర్ దంపతులను శాలువాతో సత్కరించిన ఆరోగ్య లక్ష్మి సభ్యులు,ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ప్రేమలత,అంగన్వాడీ టీచర్ మానస,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్,వినోద్,పుష్పలత,మమత,ఎస్ఎమ్‌సి చైర్మన్ సుంకరి పెల్లి రాజమణి,కాంగ్రెస్ నాయకులు బుట్టి లక్ష్మ ణ్,సోన్నాయిలా రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# అంబం చెరువులో శవమై తేలిన వ్యక్తి

## ప్రమాదవశాత్తు వలలో చిక్కుకొని మృతి



**ప్రజాపక్షం/ఎడపల్లి :** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని అంబం(వై) గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఆదివారం నుంచి కనిపించకుండా పోయిన డప్పు మహేష్(40) అనే వ్యక్తి సోమవారం ఉదయం స్థానిక చెరువులో శవమై తేలారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మహేష్ ఆదివారం ఉదయం బహిర్భూమికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లారు. అయితే, రాత్రి అయినా ఆయన తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన భార్య ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఉదయం అంబం శివారులోని చెరువులో మహేష్ మృతదేహం కనిపించింది. ప్రమాదవశాత్తు చెరువులోకి దిగిన సమయంలో, నీటిలో ఉన్న చేపల వల కాళ్లకు చుట్టుకోవడంతో ఆయన బయటకు రాలేక నీటిలో మునిగి మృతి చెందినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమ పేర్కొన్నారు. మహేష్ మృతితో అంబం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అధికారికంగా శ్రీపాదరావు జయంతి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదర రావజు జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలకు అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (ఎల్‌బి), మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, డీఆర్డీఓ సాయగౌడ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పవన్, కలెక్టరేట్ ఎఓ ప్రశాంత్ పాల్గొన్నారు.

# అత్యంత విశిష్టమైన పండగ హోలీ

## ఎమ్మెల్యే దన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** హోలీ పండుగ అత్యంత ఆనందమయమైన పండుగని, చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు సంతోషంగా నిర్వహించుకొనే ఒకే ఒక్క పండగ హోలీ పండగ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కామదహన కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. హిందూ పండగలు ఎన్ని ఉన్నప్పటికి దేని విశిష్టత దానికే ఉంటుందని అందులో ముఖ్యంగా హోలీ పండగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. కామదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నగర ప్రజలు సుఖ సంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. మంగళవారం చంద్రగ్రహణం ఉండడం వల్ల కామ దహన కార్యక్రమాన్ని ప్రజలు సోమవారం నిర్వహించుకుంటున్నారని కానీ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఆనవాయితీగా ఒకరోజు ముందుగానే నిర్వహిస్తారని అన్నారు. చిన్నారులకు హోలీ పండగ అంటే ఎంతో ఇష్టమని, రంగులు ఆడేటప్పుడు చిన్నారులు జాగ్రత్త వహించాలని వారితల్లిదండ్రులు దగ్గరుండి పిల్లలను గమనించాలని కోరారు. ఈ సందర్భంగా ఇందూరు ప్రజలకు హోలీ పండగ శుబాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మునిసిపల్ ఛైర్‌పర్సన్ ముక్కా దేవేందర్ గుప్తా, పాల్దె లక్ష్మీ కాంతం, ఆర్యవైశ్య సంఘం పట్టణ అద్యక్షులు దన్‌పాల్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల ప్రభాకర్, కమిటి సభ్యులు, మహిళా సంఘం కమిటి సభ్యులు, వివిద అనుబంధ సంస్తల, గల్లి సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, పట్టణ ఆర్యవైశ్య సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యాక్సిడెంట్ బాధితులకు ఎంతో ఉపయోగం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** కేంద్ర ప్రభుత్వం స్కీమ్ యాక్సిడెంట్ బాధితులకు ఎంతో ఉపయోగపడుతుందని డీసీపీ బస్వారెడ్డి అన్నారు. కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మొదలవుతున్న పిఎం రాహాత్ స్కీం మీద సోమవారం నిజామాబాద్‌లోని ఐడీఓసీ ఎన్‌ఐసీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వ్యాప్తంగా గల ఆరోగ్యశ్రీ మిత్రలకు ఆపరేటర్లకు వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్‌షాప్‌లో వర్క్‌షాప్‌లో జిల్లా ఇన్ఫార్మెటిక్స్ అధికారి మధు, డిఎంఅండ్‌హెచ్‌ఓ రాజశ్రీ, జిల్లా ఆరోగ్యశ్రీ మేనేజర్ శశాంక్‌రెడ్డి, సూపరింటెండెంట్ భాస్కర్, ఆరోగ్యశ్రీ మిత్రలు ఆపరేటర్లు పాల్గొన్నారు.

# హోలీ పండగ నేపథ్యంలో 3, 4 తేదీలు డ్రైడే

## నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య వెల్లడి

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** హోలీ పండగ సందర్భంగా శాంతిభద్రతల దృష్ట్యా నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిదిలో సెక్షన్ 20 (1), తెలంగాణ ఎక్సైజ్ యాక్టు 1968 ప్రకారంగా కామదహనము, హోలీ పండుగ నేపథ్యంలో వైన్సు షాపులు, కల్లు దుకాణాలు, కల్లు డిపోలు, ఐఎమ్‌ఎల్ (ఎ4) షాప్స్ / 2.బి. బార్స్ / క్లబ్బులు / టిడి 1, సిఎస్ 2 మొదలగునవి, మార్చి మూడు సాయంత్రం నుండి మార్చి ఐదు ఉదయం వరకు (తేదీ. మార్చ్ 2026 సాయంత్రం 6 గంటల నుండి తేది మార్చి 5 ఉదయం 6 గంటల వరకు) మూసి వేయాలని, డ్రై డేగా నిర్వహించబడుతుందని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా పలు గ్రామాల్లో కామదహనం

**ప్రజాపక్షం/ఎడపల్లి :** హోలి పండగను పురస్కరించుకొని ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం కామదహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు, కుల సంఘాలు, యువజన సంఘాలు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా కామ దహన కార్యక్రమం నిర్వహించారు. మనిషిలోని చెడు తొలగి వెలుగు వైపు పయనించాలని పలువురు పేర్కొన్నారు. మండలంలోని జాన్కంపేట్, జైతాపూర్, జంలం, పోచారం తదితర గ్రామాల్లో సార్లమ్మ దేవతమూర్తులు కొలువై ఉండటంతో ఒకరోజు ముందుగానే హోలి పండగను నిర్వహించడం ఆనవాయితీ. ఈ మేరకు ఆయా గ్రామాల్లో ఆదివారం కామ దహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసిన కామునికి ప్రత్యేక పూజలు నిర్వహించి దహనం చేశారు. అలాగే సోమవారం హోలి పండగను జరుపుకున్నారు. ఎడపల్లి మండల కేంద్రంతో పాటు మంగళ్పాహడ్, కుర్నాపల్లి, ఒడ్డాపల్లి, దర్మారం, ఠాణాకలాన్, ఏఆర్పీ క్యాంప్ తదితర గ్రామాల్లో సోమవారం కామదహనం మంగళవారం హోలి పండగ నిర్వహించడంపై సందిగ్ధం నెలకొంది.

## పిల్లలకు పౌష్టిక ఆహారం



ప్రజాపక్షం/రాయపర్తి ః పిల్లలకు ప్రతి రోజు పౌష్టికాహారం అందించాలని సర్పంచ్ గుజే సుధాకర్ తెలిపారు. మండలంలోని కేశపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి మహిళలకు పా లు, గుడ్లు, బాలమృతం అందజేశారు. ఈ సందర్భ ంగా సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, తల్లులు పౌష్టికాహారం తీసుకోవడం వ లన తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అ న్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడి కేంద్రానికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు దర్వందుల భాస్కర్, అంగన్‌వాడీ టీచర్ గాజుల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘ సమావేశం



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ ః తెలంగాణ ఉద్యమకారుల సమావేశం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సమావేశం తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి ర వి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉ ద్దేశించి పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రా ష్ట్రం కోసం పనిచేసిన ఉద్యమకారులకు 250 గజా ల స్థలం ఇవ్వాలని, ప్రతి నెల ఫించన్, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్ర భుత్వానికి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నూతన కమిటీ చైర్మన్‌గా డాక్టర్ చిర్ర రాజు గౌడ్, కో చైర్మన్‌గా తోట హరీష్‌ను ఏకగ్రీవంగా ప్రకటించారు. రాష్ట్ర అద్యక్షులు గా ఎండల ప్రదీప్( టియూకన్వీనర్‌గా ఎండి రహీం , కన్వీనర్‌గా ఎండి రహీమ్‌ను ఏకగ్రీవంగా పెడమర్తి రవి ప్రకటించారు. అదేవిధం గా కార్మిక సంఘం, మహిళా సంఘం, గో బ్యాక్ మార్వాడి సంఘం, రాష్ట్ర కమిటీలను ప్రకటించారు.

## కులం పేరుతో దూషణ

ప్రజాపక్షం/నెక్కొండ ః నెక్కొండ మండలం వెంకటాపూర్ గ్రామ సర్పంచ్‌ను ఆమె భర్తను కులం పేరుతో దూషిస్తూ అసభ్యంగా తిట్టిన ఘటనపై నెక్కొండ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని నెక్కొండ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ ఎం మహేందర్ తెలిపారు. వెంకటాపూర్ గ్రామానికి చెందిన పాముల రాజేష్ తండ్రి కృష్ణ మూర్తి అనే వ్యక్తి సర్పంచ్‌ను ఆమె భర్తను కుల వివక్షతో అవమానించినట్లు ఫిర్యాదు అందడంతో అతనిపై షెడ్యూల్ క్యాస్ట్స్, షెడ్యూల్ ట్రైబ్స్ ప్రివెన్షన్ అట్రాసిటీ యాక్ట్ 1989 ప్రకా రం ఎస్‌సి, ఎస్‌సి అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలపై కులవివక్ష, దూషణలు చేయడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని ఎస్‌ఐ మహేందర్ హెచ్చరించారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఆయన వెల్లడించారు.

# పట్టణ అభివృద్ధికి కృషి



ప్రజాపక్షం/నర్సంపేట : నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని నర్సంపేట మున్సిపాలిటి చైర్ పర్సన్ శ్రీలక్ష్మి రామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని 17వ వారు, 9వ వార్డుల్లో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మా ధవరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కౌన్సిలర్ సలావుద్దీన్ అయూబ్ ఖాన్ తో కలిసి సోమవారం నర్సంపేట మున్సిపాలిటి చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా పర్యటించారు. అనంతర ం ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భం గా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ మాట్లాడుతూ వార్డుల్లో పర్యటిస్తున్నప్పుడు ప్రజల వారి సమస్యలను వివరిస్తున్నారని, ఆ సమస్యలను నర్సంపేట ఎమ్మె ల్యే దొంతి మాధవరెడ్డికి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. వార్డుల్లో అవసరమైన సీసీ రోడ్లు, సైడు కాలువల నిర్మాణ పనులు చేపట్టి, నీటి సమస్య, పారిశుద్ధ పనులపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి వార్డులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. అర్హులందరికీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందించే పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు కాట శ్రీనివాస్, కావ్య, వాటర్ సప్లై కొల్లూరి రంజిత్, వార్డు జవాన్ మాదాసి భరత్, మాజీ కౌన్సిలరు సాంబయ్య, మాజీ ఎంపిటిసి బాబురావు, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, 9వ వార్డు అధ్యక్షులురమేష్, కాంగ్రెస్ నాయకులు వీరస్వామి, మేరుగు కిరణ్, ఆకుల శ్రీను, వీన్, శివ, వెంకటేశ్వర్లు, సల్మాన్, సాయి, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు..

## గర్భిణీ, బాలింతలకు పండ్లు, ఆర్థిక సహాయం అందజేత



ప్రజాపక్షం/నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని నర్సంపేట4 అంగన్వాడి కేంద్రంలో గర్భిణి, బాలింత స్త్రీలకు స్థానిక కౌన్సిలర్స్ ఎలకంటి విజయ్ కుమార్, రామోజు రోజా రాణి, ఐసిడిఎస్ నర్సంపేట ప్రాజెక్టు సిడిపిఒ మధురిమ గారి చేతుల మీదుగా అడ్డగట్ల బిక్షపతి భాగ్య దంపతులు పండ్లు మరియు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం స్థానిక కౌన్సిలర్స్ ఎలకంటి విజయ్ కుమార్, శ్రీ రామోజు రోజా రాణిలను, స్థానిక అంగన్వాడీ టీచర్ నల్ల భారతి, సిడిపివో మధురిమ , సూపర్‌వైజర్ రమలను, అడ్డగట్ల బిక్షపతి భాగ్య దంపతులు, సం తోష్ కుమార్, రాగశ్రీ దంపతులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎలకంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ త ల్లుల ఆరోగ్య అవసరాల కోసం అడ్డగట్ల బిక్షపతి కుటుం బం ఒక గొప్ప కార్యక్రమాన్ని తీసుకున్నారని వారి కు టుంబాన్ని అభినందించారు. వేసవికాలంలో పిల్లలను జాగ్రత్తగా కాపాడుకోవాలని తల్లిదండ్రులకు సూచన చే శారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, స్థానిక అంగన్వాడీ టీచర్స్ నల్ల భారతి, ఎం డి గౌసియా, ఆయా సునీత, గర్భిణీ బాలింత స్త్రీలు బూస మౌనిక, గడ్డం నవనీత, తాళ్లపల్లి లావణ్య, శ్వేత, పుట్టపాక శ్రావణి, సిద్రా ముజాహిద్, ప్రియాంక,ఆయేషా ఈరం, ఆఫీజ, బల్ల అనూష, జాటోతు మౌనిక, బత్తుల రేణుక, బానోతు మానస, పెనుపర్ల హెబ్సిబా, సమ్రీన్, పూజారి దివ్య, అన్నపురెడ్డి హారిక తల్లులు పాల్గొన్నారు.

## వెంకటాపురం 9వ వార్డు మెంబర్ కాంగ్రెస్‌లో చేరిక



ప్రజాపక్షం/నెక్కొండ ః నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన 9వ వార్డు సభ్యుడు భూక్య బుజ్జి బిచ్చ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో తాము కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని భూక్య బుజ్జి బిచ్చనాయక్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కోశాధికారి కేవి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, వెంకటాపురం సర్పంచ్ కవిత అఖిల్, మాజీ సర్పంచ్‌లు వంగాల బాబు, హటియ నాయక్, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయిలో మరింత బలపడేలా కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.

## జిడబ్ల్యూఎంసిలో ప్రజావాణి కార్యక్రమం



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ ః ప్రజావాణి కార్యక్రమ నిర్వహణలో భాగంగా జిడబ్ల్యు ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజవాణి(గ్రీవెన్స్) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, వివిధ విభాగాలకు చెందిన ఉ న్నతాధికారులు నగర ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెం దిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా టౌ న్ ప్లానింగ్ 35, ఇంజనీరింగ్ 18, రెవెన్యూ 08, హెల్త్, శానిటేషన్ 09, నీటి సరఫరా 02, మొ త్తం 72 వినతులు వచ్చాయి. డిఎఫ్ఒ శంకర్‌లింగం, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టిఒ రామకృష్ణ, ఎంహెచ్ఒ డాక్టర్ రాజేష్, హెచ్ఒ లక్ష్మారెడ్డి, ఎసిపిలు, ఇఇలు పాల్గొన్నారు.

## దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

ప్రజాపక్షం/వరంగల్ : మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని వేడుకలను సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేశ్, జడ్పిసిఇఒ రామ్ రెడ్డి, ఆర్‌డిఒలు ఉమారాణి, సుమ, వివిధ శాఖల అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన నాయకుడని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తిగా ఆయన గుర్తుండిపోతారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమించిన ప్రజానాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. యువత ఆయన ఆలోచనలు, సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. దుద్దిళ్ల శ్రీపాదరావు మంథని అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించి పలుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారని, మంథని ప్రాంత అభివృద్ధి, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు ప్రజల్లో చిరస్మరణీయంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ ః వరంగల్ నగరంలోని శ్రీ బాలానగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఫిబ్రవరి 24వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరిగాయని సోమవారం అన్నదానం శ్రీవారి ఉత్సవ సేవా సమితి అధ్యక్షుడు గందె గోవింద రాజులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ అన్నదాన కార్యక్రమం ప్రారంభించి సేవా సమితికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుముదవెల్లి సత్యనారాయణ రావు, కోశాధికారి రవ్వ కృష్ణ మూర్తి, సభ్యులు గందె నవీన్, అశోక్, నూక సందీప్, కృష్ణ మూర్తి, సురేష్, పెద్ద పున్నారావు, రి కిరణ్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, ఉప్పల మల్లికార్జున్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నంబర్ల భూ సమస్యలపై తహసీల్దారుకు వినతి



ప్రజాపక్షం/నెక్కొండ ః నెక్కొండ మండల పరిధిలోని గొట్లకొండ గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 59, 64, 75లలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామ ప్రజా ప్రతినిధులు తహసీల్దారును కలిశారు. గ్రామంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న భూ వివాదాల కారణంగా పలువురు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గొట్లకొండ సర్పంచ్ భూక్య జనార్ధన్, ఉప సర్పంచ్ బానోత్ నవీన్‌తో పాటు వార్డు సభ్యులు భూక్య రవి, నేతావత్ జగన్, సరోజన, రంగమ్మ కలిసి నెక్కొండ మండల తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. సమస్యలను సమగ్రంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు. తహసీల్దారు సమస్యను పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## గుండె పోటుతో వ్యక్తి మృతి

ప్రజాపక్షం/రాయపర్తి ః గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని గణేష్ కుంట తండా గ్రామానికి చెందిన మునావత్ చత్రు నాయక్(50) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు తొర్రూరు పట్టణ కేంద్రంలోని దుబ్బ తండాలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. చత్రు నాయక్ మృతితో తండాలో విషాదచాయలు అలుముకున్నాయి.